RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 242 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శనివారం , ఆగష్టు 23, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :242 Rangareddy Editor: Ganji Venkatesh Saturday, August 23, 2025 Pages:8 Price: 3/-

## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

- దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి



పాట్నా,ఆగస్ట్22(పద్మక్రాంతి): అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని

3 లో

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

- పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ
- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- హైకోర్టుకు వివరించి ప్రభుత్వం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా



హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి): మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉ ంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశ-

మిగతా 3 లో



## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

- బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ
- కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి): తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు- గా తెలుస్తోంది.



3 లో

## పార్లమెంట్‌ను అపహాస్యం చేసిన కాంగ్రెస్

- సమావేశాల్లో చర్చించకుండా కాలయాపన
- వెంకయ్య నాయుడు పోటీ చేసినప్పుడు తెలుగు ప్రైడ్ గుర్తుకు రాలేదా
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్



3 లో

## కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

- రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ..ఎలా ?
- అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం
- విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది
- కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

## వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

- బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం
- నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు

న్యూఢిల్లీ,ఆగస్ట్22(పద్మక్రాంతి):



3 లో

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

- బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన
- ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం

న్యూఢిల్లీ,ఆగస్ట్22(పద్మక్రాంతి):




3 లో



## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

- కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు
- కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం
- మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి

సిద్దిపేట,ఆగస్ట్22(పద్మక్రాంతి): ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ

మిగతా 3 లో

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి




హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి): సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉ ండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క.

ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు

మిగతా 3 లో

## కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

- ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
- అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
- ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి): మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు.



కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు

మిగతా 3 లో

## చిమ్మ చీకట్లో విశ్వనగరం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు**



హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి): విద్యుత్ సరఫరా గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు- వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు. ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు- అలముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఎ÷-లో అవుతోందన్నారు. హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్టులకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యం లో నిరంకుశం పనికిరాదు !

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమిచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మొసోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

# డికెకు సిఎం పదవి దక్కేనా?



- నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి
- అంతుచిక్కని కాంగ్రెస్ తీరు

**బెంగళూరు,ఆగస్ట్22(పద్మక్రాంతి):**

కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా÷- నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మ-రోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్దరామయ్య భీష్మించుకున్నారు.

ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు.

అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికై-నా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు- చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి

హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు- పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

- భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు
- వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(పద్మక్రాంతి):**



పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద

వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

- భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి
- కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం



**హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి):**

ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు-ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత-్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు

విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# పార్లమెంట్‌ను అపహాస్యం చేసిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి): వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిశాయి. 21 రోజుల వాడివేడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు గురువారంతో ముగిసినట్లు- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అలజడి, అల్లర్లు చేస్తూ.. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ద్వంద నీతి అవలంబించిందని విమర్శించారు. మణిపూర్, ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగాలని మొదట డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆపరేషన్ సింధూర్ చర్చలో పాల్గొనకుండా తోకముడిచిందని ఆయన ఎద్దేవా చేశారు. పదిహేను బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం తెలిపితే ఒక్క చర్చలో కూడా కాంగ్రెస్ పాల్గొనలేదని తెలిపారు. చర్చలో పాల్గొనకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఎజెండా లేకుండా పోయిందని విమర్శించారు. పార్లమెంట్‌లో లేని చర్చకు ఆరోపణలతో రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చరిత్మకమైన బిల్లులో కాంగ్రెస్ ఎక్కడ చర్చకు రాలేదని స్పష్టం చేశారు. జైల్లో అవినీతి నేతలు ఉండాలని బిల్లు పెడితే కాంగ్రెస్ నేతలు దాన్ని అడ్డుకొని బిల్లులు చించేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెడతామని చెప్పారు కానీ ఇప్పుడు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను భ్రమలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సదుర్శన్ రెడ్డి తెలుగు ప్రైడ్ అని రేవంత్ రెడ్డి అంటు-న్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు. గతంలో పీవీ నరసింహారావును కాంగ్రెస్ ఎలా ఇబ్బంది పెట్టిందో చూశామని తెలిపారు. టి.అంజయ్యను ఏ విధంగా అవమానించారో ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. తెలుగు వారైనా వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పోటీ- చేస్తే అప్పుడు కాంగ్రెస్ ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం ఆరోజు కి పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఆయనను రాజకీయాల్లో నైతిక విలువలు లేకుండా చేశారని కాంగ్రెస్ విమర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ రోజుల్లో అధికారాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపం-సస్యం చేసిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ నైజం బయటపడిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి వారి వైఖరి మార్చుకోవాలని లక్ష్మణ్ హితవు పలికారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి

ారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోర-ంతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమ-యం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిష-న్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

మొదటి పేజీ తరువాయి



తిరువనంతపురం,ఆగస్ట్22(పద్మక్రాంతి): తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్య్రం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజీవ్రాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజీవ్రాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజీవ్రాల్ లిక్కర్ పాలసీ కుంభకోణం లో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజీవ్రాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమ-యంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు- నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందని అన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహా-యం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేసిందని ఆరోపించారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో అనేక ప్రసిద్ధమైన తీర్పులు ఇచ్చారు. వాటిలో సల్వా జుడుం కేసు చాలా ముఖ్యమైనది. 2011లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్లతో కూడిన ధర్మాసనం సల్వా జుడుంను రద్దు చేసింది. సల్వా జుడుం అనేది.. కొంతమంది గిరిజన యువకులు మావోల తిరుగుబాటును ఎదుర్కోవడానికి ఏర్పాటయ్యింది.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు





మొదటి పేజీ తరువాయి

గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థ-మైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు-, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది.

ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు- చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు-వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది.దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ పక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ పక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం



సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు.



గుర్రంపోడు:ఆగష్టు 22(పద్మక్రాంతి ప్రతినిధి)

నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు జగదీశ్ రెడ్డిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కొత్త నాగరాజు, కోశాధికారి బోయపల్లి సైదులు గౌడ్,ప్రచార కార్యదర్శి వద్దిరెడ్డి శివారెడ్డి,కార్యవర్గ సభ్యులు ఐతరాజు నాగరాజు,ముష్టిపల్లి లింగస్వామి,పోలేపల్లి శేఖర్, దాము యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోలు బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాస పూజలు.



గుర్రంపోడు:ఆగష్టు 22(పద్మక్రాంతి ప్రతినిధి)

గుర్రంపోడు మండలంలోని కొప్పోలులో గల బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం ఐదవ శుక్రవారం సందర్భంగా వేదాగమ పండితులు అన్నేపర్తి శివాజీ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష రుద్రాభిషేకాలు,పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్రంపోడులో మార్వాడి గో బ్యాక్ బంద్ కార్యక్రమం.




గుర్రంపోడు:ఆగష్టు 22(పద్మక్రాంతి ప్రతినిధి)

ఓయూ జేఏసీ విద్యార్థుల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మార్వాడీ గో బ్యాక్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్, మొబైల్, హార్డ్వేర్, గోల్డ్ స్మిత్ వ్యాపారులు మార్వాడి గో బ్యాక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించి మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలక్ట్రికల్, మొబైల్, గోల్డ్ స్మిత్ షాపులలో మార్వాడీలు నాసిరకం వస్తువులు అమ్ముతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, స్థానిక వ్యాపారులు వ్యాపారంలో చాలా నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుకాణాల వ్యాపారులు మోపూరి ఆచారి,వద్దిరెడ్డి సత్యం రెడ్డి, బొడ్డుపల్లి జగదీష్,పులకరం కృష్ణ, వడ్డేగోని మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ చారి,శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలుకు ఆర్థిక సహాయం

- అండగా నిలిచిన బాల్య స్నేహితులు



పద్మక్రాంతి, ఆగష్టు 22(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

స్నేహితురాలు భర్త ఆకాల మరణం చెందడంతో ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ ఎస్ సి 2006-2007 బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన స్వప్న మంచాల మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ కు గత 10 సంవత్సరాల క్రితం వివాహం అయింది. కాగా కొన్ని రోజుల క్రితం ఆమె భర్త కానిస్టేబుల్ వెంకటేష్ హార్ట్ ఎటాక్ తో అకాల మరణం చెందాడు. కాగా దింతో శోకసముద్రంలో ఉన్న కుటుంబానికి రూ. 63000వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలనికి 15 చెక్కులు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

పద్మక్రాంతి, ఆగష్టు 22(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):



సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిది వంటిదని కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలంలోని ఆరుట్ల, లోయపల్లి, జాపాల, తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్ తదితర గ్రామాలకు చెందిన15 మంది లబ్ధిదారులకు శుక్రవారం రూ. 5,91,000 ల విలువైన చెక్కులను ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంగల్ల యాదయ్య, జిలమోని సత్త-య్య,ఎండి. సలాం, కావలి శ్రీనివాస్ రావు,గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, ఓరుగంటి లింగమయ్య గౌడ్ ,దండేటికార్ మహేందర్, మాధగోని శివశంకర్ ,వింజమూరు యాదగిరి రెడ్డి ,రావుల భాషయ్య, సోప్పరి దశరథ, దాసరమోని రమేష్, జిలమోని పాండు, యశమోని శేఖర్, కాస గణేష్, పంబాల బుగ్గరాములు, చెరుకు నర్సింహ్మా ,బుట్టి కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, మాణిపాటి వెంకటేష్ ,బుట్టి జంగయ్య, బీరువ-ల్లేష్, ఆడెపు మధు, రావుల నాగరాజు ,సింగారం సుమన్, మంతని పరమేష్ ,మేగవత్ లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నంది వనపర్తి లో "పనుల జాతం"




పద్మక్రాంతి, ఆగష్టు 22(యాచారం):

మండల పరిధిలోని నంది వనపర్తి లో "పనుల జాతర %-%2025" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు రీచార్జ్ పిట్స్ ను పంచాయతీ కార్యదర్శి ఈ. శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి కి నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని,రీచార్జ్ పిట్స్ ద్వారా భూగర్భ, జలాల నిల్వలు పెరగడంతో పాటు, గ్రామ ప్రజలకు తాగునీరు,సాగునీటి అవసరాలు తీర్చడానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. అలాగే, "పనుల జాతర" ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు సమాజంలో సుస్థిరమైన అభివృద్ధికి దోహద పడుతాయని అన్నారు. ఈ పనుల జాతర సందర్భంగా ఉపాధి హామీ కూలి పనిచేసే గోరిగే మల్లయ్య ను పంచాయతి కార్యదర్శి శాలువాతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో పాల్గొని,విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నెర్ర శ్రీశైలం,ఎం. యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్ ,ఆశా వర్కర్లు,స్వయం సహాయక సవ-మాహాల సభ్యులు, బిల్ కలెక్టర్ మహేందర్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది సాయి కిరణ్, రాకేశ్, అశోక్, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చెరువుల నుండి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

- గ్రామల రైతులతో కలిసి ఆందోళన చేపడతాం
- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

పద్మక్రాంతి, ఆగష్టు 22 (కల్వకుర్తి ప్రతినిధి ) :



వెల్దండ మండలంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బైరాపూర్ చెరువును పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లో బ్రిడ్జి మంజూరైనప్పుడు శంకుస్థాపన చేసిన దిమ్మెను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన దిమ్మెను పరిశీలించారు అనంతరం బైరాపురం గోకారం చంద్రాయన్ పల్లి గ్రామ పరిధిలోని చెరువు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక చెరువును పరిశీలించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు నుండి దళారులు భూ కబ్జా దారులు ఒకటై రాత్రి పగలు తేడా లేకుండా లారీ టిప్పర్లతో అక్రమ ఇసుకను ఇతర ప్రదేశాలకు తరలిస్తున్నారు అధికారులు పట్టించుకోని వెంటనే చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో గ్రామస్తులు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్. మాజీ సర్పంచ్ కుమార్. మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్. సీనియర్ నాయకులు జోగయ్య. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంగిలి యాదగిరి. మాజీ సర్పంచ్ ప్రభాకర్. మాజీ ఉ పసర్పంచ్లు రమేష్ గౌడ్. నరసింహ. మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్. యువ నాయకులు జంగిలి ఆనంద్, కొండలు యాదవ్. మాజీ వార్డ్ సభ్యులు ప్రసాద్. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్. ఈదులపల్లి శ్రీనివాసులు. వెంకటయ్య. రమేష్. శ్రీను. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు ఉన్నారు.

# పోచమ్మ దేవాలయ ఉత్సవ కమిటీకి 51,116/- విరాళం అందజేత

## సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి



పద్మక్రాంతి, ఆగష్టు 22, (కల్వకుర్తి ప్రతినిధి ):

ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవడంతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత పొందుతారని సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి అన్నారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో గ్రామదేవత పోచమ్మ దేవాలయంలో,బోనాల ఉ త్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. బోనాల ఉత్సవాలలో భాగంగా పోచమ్మ దేవాలయం ఉత్సవ కమిటీ సభ్యులకు 51,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు దేవాలయాల అభివృద్ధి మరియు మౌలిక వసతుల ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగిన బోనాల ఉత్సవ కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అధికారులకు, అనధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్ కమిటీ సభ్యులు చేగూరి రాములు. కందికంటి యాదయ్య గౌడ్. వాంకు డావత్ రాంచందర్ నాయక్. మూడ అశోక్. జల్కం నాగార్జున. బోసు రవి. భానుకిరణ్ తదితరులు ఉన్నారు.

# వికలాంగులకు అండగా తెలంగాణ అమెరికా తెలుగు సంఘం





- పీర్జాదిగూడలో వికలాంగులకు "ట్రై సైకిళ్ల పంపిణీ"
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి

మేడిపల్లి,ఆగష్టు 22,పద్మక్రాంతి:

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంఘం హొటల్ ఆవరణంలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిల్లు, చేతి కర్రల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,పిర్జాదిగూడ మాజీ కోఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి,పీర్జాదిగూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలుముల అజయ్ కుమార్ రెడ్డి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎన్ ఎన్ కే దుర్గ,మూడో డివిజన్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి పాల్గొని వికలాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ చేశారు. అనేక సేమా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు, వికలాంగులలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు ట్రై సైకిల్ పంపిణీ నిర్వహించిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిఏ ప్రతినిధులు పలువురు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# పేద ప్రజల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో కిట్లు పంపిణీ



**పద్మక్రాంతి, ఆగస్టు 22, (కల్వకుర్తి ప్రతినిధి ):**

ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా గతవారం రోజుల క్రితం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్యం మారుతున్న జీవన విధానాలను దృష్టిలో ఉంచుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్లు మేడిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలో గ్రామస్తులకు పంపిణీ చేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్.ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్.తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**పద్మక్రాంతి, ఆగస్టు 22 ( కల్వకుర్తి ప్రతినిధి):**



వెల్దండ మండలం లోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కలకొండ విజేందర్ తండ్రి మల్లయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధ గొని రమేష్ గౌడ్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కి మరియు సభ్యులు రమేష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్.పరమేష్. ఆంజనేయులు.కుమార్. శివ.బుచ్చయ్య.వెంకయ్య. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి.



**గుర్రంపోడు:ఆగస్టు 22(పద్మక్రాంతి ప్రతినిధి)**

గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామపంచాయతీలో శుక్రవారం నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని..

## శాంతి కమిటీ సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్



**పాపన్నపేట ఆగస్టు. 22 (పద్మక్రాంతి)**



మండలంలో గణేష్ ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల్లో అన్నీ వర్గాలు, మతాల ప్రజలు పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలకు పోలీసు శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఇరువర్గాల మత పెద్దలు, ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రుల సన్నాహక సమావేశం

**పద్మక్రాంతి, ఆగస్టు 22(యాచారం):**

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాల నిర్వహకుల,సంబదిత శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం డివిజన్ ఏ సి పి కెవిపి రాజు హాజరై, మాట్లాడుతూ.. వినాయక ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేసిన ప్రదేశం, నిమర్జనం తేదీ తదుపరి పూర్తి సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహిస్తున్న వెబ్ సైట్ నందు, నమోదు చేసుకొని స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.వర్షాలు పడు తున్నందున మండపాలకు ఏర్పాటు చేసిన విధ్యుత్ విషయంలో తగు జాగ్రతలు తీసుకోవాలని,మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని, ఎలాంటి దొంగతనలు జరగకుండా, మండపాలవద్ద ఎప్పుడు కనీసం ఇద్దరు వ్యక్తులైన ఉండేటట్లు వాలెంటీర్లను ఉంచాలన్నారు.

విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తక్కువ శబ్దం వచ్చే స్పీకర్లు వాడాలన్నారు. మద్యం తాగి అసభ్యకర నృత్యాలు,అన్యమతస్థులను కించపరిచే ప్రసంగాలు చేయకూడదు అంటూ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటి ఇన్స్పెక్టర్ బి.సత్యనారాయణ, ఎస్సై లు జి .సైదులు, కె.వంశీ పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# సేవ్ హైదరాబాద్

## చలో అసెంబ్లీ ముట్టడి

**పద్మక్రాంతి, ఆగస్టు 22, ( కల్వకుర్తి ప్రతినిధి):**

బిజెపి ఆధ్వర్యంలోచలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పట్టణం లోని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్. జిల్లా ఉపాధ్యక్షులు బోడ నర్సింహ.బిజెపి నాయకులు కృష్ణ గౌడ్.నీరుకంటి రాఘవేందర్ గౌడ్. సురేందర్ గౌడ్.నరేష్ గౌడ్. శ్రీధర్.బలరాం తదితరులు ఈ సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని ఈమధ్య కాలంలో జరిగిన హిందూ ఉత్సవాలలో అమాయకులైన యువకులు చనిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత నిర్లక్ష్య వైఖరికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తల పెట్టామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వ పరిపాలన పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

# బ్యాంకు లావాదేవీల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే రీ-కేవైసీ తప్పనిసరి

## - ఆసిఫాబాద్ ఎల్డిఎం. రాజేశ్వర్ జోషి

**రెబ్బెన, ఆగస్టు 22, (పద్మక్రాంతి):**

జన్ సురక్ష క్యాంపెన్లో భాగంగా శుక్రవారం గోలేటి గ్రామపంచాయతీ లో జన్ సురక్ష, ఫైనాన్షియల్ లిట్రసి అవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు.

ఆసిఫాబాద్ ఎల్ డి ఎం. రాజేశ్వర్ జోషి మాట్లాడుతూ.. బ్యాంకు లావాదేవీల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదంటే ప్రతి ఒక్కరూ రీ-కేవైసి చేసుకోవాలని సూచించారు. ఎస్బిఐ గోలేటి మేనేజర్ వీరస్వామి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ కలిగి ఉండాలని తెలపడం జరిగింది. తిర్యాని సి ఎఫ్ ఎల్ వనజారాణి, గున్నాల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. పొదుపు ఎలా చేసుకోవాలి బ్యాంక్ అకౌంట్ ప్రాముఖ్యత, వాట్సాప్ ద్వారా రి-కేవైసీ, సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్, సైబర్ నేరాలు, 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ పట్ల అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ రీ-కేవైసీ చేసుకోవాలని తెలపడం జరిగింది. అవగాహన సదస్సు తర్వాత కొందరికి




రీ-కేవైసీ, అకౌంట్ ఓపెనింగ్ అలాగే పిఎంజె జె బి వై, ఎస్ బి వై, ఇన్సూరెన్స్ లు కూడా చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ ఎల్డీఎం. రాజేశ్వర్ జోషి రావడం జరిగింది. ఎస్బిఐ గోలేటి మేనేజర్ వీరస్వామి అలాగే ఎస్బిఐ గోలేటి ఫీల్డ్ ఆఫీసర్, సిఎఫ్ఎల్ తిర్యాని కౌన్సిలర్స్ జీ.వనజారాణి, జి. శ్రీకాంత్ గౌడ్, గోలేటి గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాల్ కేంద్రంలో కూలీల అడ్డాను ఏర్పాటు చేయాలి!

## వ్యకాస జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య డిమాండ్



**పద్మక్రాంతి, ఆగస్టు 22(యాచారం):**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాల్ కేంద్రంలో కూలీల అడ్డా,కూలీల పరిస్థితి పై సర్వే చేయడం జరిగింది.మాల్ కేంద్రం రెండు జిల్లాలు కలుపుకొని పెద్ద వ్యాపార కేంద్రంగా వుంది ఇతర రాష్ట్రాలు ఛతిస్ గడ్, ఒరిస్సా, బీహార్, మధ్య ప్రదేశ్ రాష్టాల నుండి వలస వచ్చి కూలి పనిచేస్తున్నారు. రోజు కూలీలు సుమారుగా 200నుండి 300 వరకు బిల్డింగ్ ,సెంట్రింగ్, పేయింటర్స్ తదితర పనులు ,అడ్డాలమిదికి రాకుండా గుత్తే దార్లు ఇండ్ల దగ్గర నుండి పనికి తీసుకెళ్తారు.దిని వలన శ్రమ దోపిడీ జరుగుతుంది ఇంత పెద్ద వ్యాపార కేంద్రంలో కూలీల అడ్డాలు లేకపోవడం గమనార్హం వెంటనే కూలీల అడ్డాను ఏర్పాటు చేయాలి!మీకు పని కల్పిస్తామని వారిని వారి గుప్పెట్లో పెట్టుకొని పనికి పంపించి, మేస్త్రి లు చేసిన కూలి ఇవ్వకుండా వారి రెక్కల కష్టం నుండి కొంత దోచుకొని తక్కువ కూలి ఇస్తున్నారని మాదృష్టికి వచ్చింది అని అన్నారు.

కూలీల అడ్డాలపై లేబర్ కమిషనర్ పర్యటించి,శ్రమ దోపిడీ అరికట్టాలి కూలీల అడ్డాలు ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జి. యాదయ్య, శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ 21వ డివిజన్లో "వన మహోత్సవం"

- ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్



**మేడిపల్లి,ఆగస్టు 22,పద్మక్రాంతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో "ఒక మార్పు- అభివృద్ధికి మలుపు" కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ "వన మహోత్సవం"కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్,వార్డ్ ఆఫీసర్ సుమలత డివిజన్లో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం మన విధిగా భావించి మొక్కలను విరివిగా పెంచాలని భూక్య సుమన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వెలుగొండయ్య,యూత్ అధ్యక్షులు సునీల్,వార్డు సూపర్వైజర్ అఖిల్, కాలనీవాసులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం.

- షీ టీం ఇన్చార్జ్ ఎస్సై బిక్కాలాల్.





**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 22,(పద్మక్రాంతి ప్రతినిధి):**

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ బూరుగుడలో షీ టీం ఆధ్వర్యంలో మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా షీ టీం ఇన్ఛార్జ్ ఎస్సై బిక్కాలాల్ విద్యార్థినులకు షీ టీం యొక్క పనితీరు, లక్ష్యాలు, మహిళల భద్రత కోసం చేపడుతున్న చర్యల గురించి విపులంగా వివరించారు. విద్యార్థినులు ఏవైనా వేధింపులు లేదా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే షీ టీం హెల్ప్లైన్ 8712670564 , డయల్ 100, స్థానిక పోలీసు స్టేషన్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శారద మాట్లాడుతూ, మహిళా విద్యార్థినులు ధైర్యంగా చదువు కొనసాగించేందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం అని తెలిపారు.అదేవిధంగా షీ టీం సభ్యులు స్వప్న మరియు ఇతర సిబ్బంది పాల్గొని, మహిళలు తమ హక్కులను తెలుసుకుని, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# బోడుప్పల్ బాలాజీ హిల్స్ కాలనీలో ఘనంగా "భోగ్ బండార్"

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్





**మేడిపల్లి,ఆగస్టు 22,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజిహిల్స్ కాలనీలో తీజ్ పండుగ మహోత్సవంలో భాగంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్ కార్యక్రమం బంజారా పెద్దలు,గోర్ సిక్వాడి ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బంజారా తీజ్ కమిటీ సభ్యులు, మహిళలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.

- గణేష్ మండపాల నిర్వహకులకు జిల్లా ఎస్పీ సూచన.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 22,(పద్మక్రాంతి ప్రతినిధి ):



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో రాబోయే గణేష్ నవరాత్రి వేడుకలు, దసరా వంటి పండుగలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. జిల్లాలో లక్కీ డ్రా, లాటరీలు, బహుమతి పథకాలు వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ,లాటరీ విధానం, లక్కీ డ్రా వంటి కార్యకలాపాలు పూర్తిగా చట్ట విరుద్ధమని, వీటి ద్వారా అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రమ లాటరీలు లేదా లక్కీ డ్రాలను నిర్వహించే నిర్వాహకులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, శాఖపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో లాటరీలు, లక్కీ డ్రా విధానంపై నిషేధం ఉందని, నిబంధనలను ఉల్లంఘించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే పీడి యాక్ట్ (పీడీ యాక్ట్) నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎస్పీ జిల్లాలో ఎక్కడైనా లాటరీలు లేదా లక్కీ డ్రాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670551 కు తెలియజేయాలి అని అన్నారు. జిల్లా ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజలు కూడా సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# కొమరం భీమ్ ప్రాజెక్ట్ వరద ద్వారా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

## సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దినాకర్, కోట శ్రీనివాస్.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 22,(పద్మక్రాంతి ప్రతినిధి):

కొమరం భీమ్ ప్రాజెక్ట్ వరద ప్రభావంతో పత్తి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.ఎకరానికి 50వేల నష్టపరిహారం అందించాలి.రైతులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఎం బృందం. వాంకిడి మండలంలోని జైత్ పూర్, బోర్ద, గ్రామాల పత్తి పంట నష్టపోయిన రైతుల పంటలను శుక్రవారం రైతులతో కలిసి సిపిఎం పార్టీ జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా బృందానికి రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్,కోట శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొమరం భీమ్ ప్రాజెక్ట్ ఒకేసారి ఏడు గేట్ల ద్వారా నీరు వదలడం వల్ల ఆ ప్రవాహానికి పంటలు నాశనయాయని సుమారుగా 20 మంది రైతులకి సంబంధించిన 50 ఎకరాల వరకు పత్తి పంట నష్టం జరిగిందని అన్నారు. ఆ యొక్క రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయ ఆధారం మీద బతుకుతున్నాయి అని అన్నారు. పేద కుటుంబాల రైతులు లక్షల రూపాయలు అప్పులు చేసి పత్తి పంటను సాగు చేస్తున్న తరుణంలో ఆడ ప్రాజెక్టు నీటి ప్రవాహం రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆ రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆ రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్, గేదం టీకానంద్, అశోక్, మండల నాయకులు దాడి తిరుపతి, వడ్లూరి శ్రీకాంత్, దుర్గం నిఖిల్ వడ్లూరి మల్లేష్, రైతులు, లక్ష్మణ్, మారుతి, రమేష్, గణేష్, తిరుపతి సుభాష్, సంతోష్, గోపాల్, ధర్మాజీ వినోద్, పెంటూ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీ

### - కలెక్టర్ ఎం. హనుమంతరావు

యాదాద్రి భువనగిరి ,ఆగస్టు 22 (పద్మక్రాంతి) :

జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోని పలు విభాగాలలో ఖాళీగా ఉన్న 56 పోస్టులకు అవుట్ సోర్సింగ్ పద్ధతిన నియామకాలు జరుగుతాయని అర్హులైన వారు ఆన్ లైన్ ద్వారా సంభందిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు శుక్రవారం తెలియజేశారు. తెలంగాణా ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ (టీమ్) మెంబర్ సెక్రేటరీ బీ శాంతిశ్రీ ఖాళీ పోస్టుల వివరాలు, అర్హతలను వెల్లడించారు. ఈసీజీ టెక్నీషియన్ 4, ల్యాబ్ అటెండెంట్ 7, రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్ 4, ఓటీ టెక్నీషియన్ 4, అనస్థీషియా టెక్నీషియన్ 2, గ్యాస్ ఆపరేటర్ 4, థియేటర్ అసిస్టెంట్ 2, డేటా ఎంట్రీ ఆపరేటర్ 7. ఆఫీస్ సబార్డినేట్ 6, సీటీ టెక్నీషియన్ 1, ఎలక్ట్రిషియన్ 3, ప్లంబర్ 2, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ 3, ఆప్టీషియన్, రికార్డ్ అసిస్టెంట్, కాటలాగర్, కార్పెంటర్ ఒక్కొక్కటి చొప్పున ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. నిర్దేశించిన పోస్టులను మెరిట్, రోస్టర్ అర్హతలను బట్టి భర్తీ చేస్తారని, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 18 నుంచి 44 సంవత్సరాల వయస్సు గల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్సైట్ నుంచి దరఖాస్తు ఫారం డౌన్లోడ్ చేసుకొని ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 2 వ తేదీ లోగా జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలోని టీమ్ సెక్షన్ లో సమర్పించాలని కోరారు. అదేవిధంగా గతంలో ప్రజావాణి, టీం ఆఫీసు, ఉపాధి కల్పన కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు కూడా తిరిగి చేసుకోవాలని సూచించారు.

## నార్సింగిలో రోడ్డు ఆక్రమణలు నేలమట్టం చేసిన మున్సిపల్ అధికారులు

- నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు ఎలా చేస్తారని నిలదీసిన స్థానికులు
- సమాచారం ఇచ్చాకే కూల్చివేతలు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు

పద్మక్రాంతి ఆగస్టు 22 (రాజేంద్రనగర్, ప్రతినిధి):



నార్సింగి పురపాలక సంఘం పరిధిలోని గిరిగిరి గడ్డ ప్రాంతం లోని ముప్పపార్ట్మెంట్ సమీపంలో 60 గజాల రోడ్డులో ఆక్రమణలను మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు. గత కొన్ని నీళ్లుగా ఈ రోడ్డులో కొంతమంది వ్యాపారులు షాపులను, డబ్బాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు సాగిస్తున్నారు. దీనిపై స్థానికులు నుంచి వచ్చిన ఫిర్యాదులతో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు అక్రమంగా వెలిసిన దుకాణాలను డబ్బాలను తొలగించారు.మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మణిహారిక ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు



రోడ్డుపై అక్రమంగా వెలసిన దుకాణాలను వ్యాపార సముదాయాలను నేలమట్టం చేశారు. అయితే ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే కనీసం వస్తువులు తీసుకోకుండానే నీలమట్టం చేయటమేమిటని టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు ప్రశ్నించారు. గత వారం రోజుల నుంచి సమాచారం ఇచ్చిన ఎవరు పట్టించుకోలేదని దీంతోనే అక్రమ నిర్మాణాలను తొలగించామని టౌన్ ప్లానింగ్ అధికారులు వారికి సమాధానం ఇచ్చారు. ఈ రోడ్డు మార్గంలో ఇష్టారాజ్యంగా వ్యాపారులు అక్రమంగా రోడ్లపైనే తమ వ్యాపారాలు సాగిస్తున్నారని దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులు అంటున్నారు. రోడ్డుపై వెలసిన అక్రమ నిర్మాణాలు చేపడితే కఠినంగా వ్యవహరిస్తామని టిపిఎస్ మణి హారిక హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, వార్డు ఆఫీసర్లు, జవాన్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో పనుల జాతర కార్యక్రమం




పద్మక్రాంతి ఆగస్టు 22 (చేవేళ్ల, ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మొయినాబాద్ మండల పరిధిలోని రెడ్డిపల్లిలో గ్రామంలో పనుల జాతర గ్రామ సభ జరిగింది, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్ రావు మరియు రెడ్డిపల్లి ప్రత్యేక అధికారి ఎంపీడీవో బి సంధ్య అలాగే వనమహోత్సవం మాస్ ప్లాంటేషను మరియు కమ్యూనిటీ సోప్ ఫీట్ పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటి ఉత్తమ గ్రామ పారిశుద్ధ కార్మికుడిగా షాపురం సాయిలును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రంజిత్, పూర్ణచందర్ రావు,లాలయ్య, మాజీ గ్రామ సర్పంచ్ వినీత కరుణాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి మోర శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి,షాపురం రామచంద్రి,కుండె యాదగిరి, కాంతి రెడ్డి , జగ్గారెడ్డి, మొల్గరి మల్లేష్,జిల్లా య- ువజన కార్యదర్శి షాద్నగర్ అసెంబ్లీ ఇన్చార్జి దయానంద్ గౌడ్, మహిళా

# అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి!



పద్మక్రాంతి, ఆగస్టు 22(యాచారం):

మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో వారం రోజుల క్రితం డ్వాక్రా మహిళా గ్రూపుల నుండి రూ. 2కోట్ల అవినీతి పై ఎస్బిఐ బ్యాంక్ ముందు జరిగిన విషయం పై శుక్రవారం యాచారం ఎస్బిఐ బ్యాంక్ లో డ్వాక్రా గ్రూపు మహిళతో విచారణ జరిగింది. ఈ కార్యక్రమం లో రిజినల్ మేనేజర్ సంజయ్ కుమార్. జాగీర్ సీఎం క్రెడిట్, సిఐ నందీశ్వర్ రెడ్డి, సెక్రూటి ఆఫీసర్ ఆనంద్, మేనేజర్ మాన్యా నాయక్ లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య, మాజీ ఉపసర్పంచి నర్సింహ్మా, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ.. బ్యాంక్ మేనేజర్,వీబీక్ తోని కుమ్మక్కయి కోట్ల రూపాయలు కాజేసి,మామీద అప్పులు వేశారనికన్నీరు పెట్టుకున్నారు. తీసుకున్న రుణం చెల్లించిన రూ. 10 లక్షల నుంచి 20 లక్షలు అప్పు గా చూపిస్తున్నారు. రైతు బంద్ డబ్బులు,ఉపాధి పని డబ్బులు పర్సనల్ అకౌంట్ నుండి పట్టుకుంటున్నారు.

అవినీతికి పాల్పడిన వారిపై చర్య తీసుకుని మాకు న్యాయం చేయాలని కోరారు. రీజినల్ మేనేజర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ..4 వారలల్లో పూర్తి విచరాణ చేసి దోశులపై చట్టరీత్యా పరమైన చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో అవినీతిపై విచారణ చేస్తామన్నారు. అనంతరం పి. అంజయ్య మాట్లాడుతూ..మూడు నెలల కిందట మల్కిజ్ గూడలో అవినీతి జరిగినప్పుడు తుతు మంత్రంగా విచారణ చేయడం,అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం ఏంటని ఆయన మండిపడ్డారు.

4 వారాలలో విచారణ పూర్తి చెయ్యక పోతే, బ్యాంక్ ముందుట పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వ్యకాస జిల్లా నాయకులు ఎం. జంగయ్య, రాములు , ప్రకాష్ , ఐలయ్య, వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన అజిఫాబాద్ ఎమ్మెల్యే.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 22,(పద్మక్రాంతి ప్రతినిధి ):



ఆసిఫాబాద్ పట్టణ కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెబ్బెన మండలానికి చెందిన 17 కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించి,వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా అందిస్తున్న చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ఈ గొప్ప కార్యక్రమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల తాసిల్దార్ సూర్యప్రకాష్, కొమరం భీమ్ ఆర్టిఏ మెంబర్ లావుడ్య రమేష్, ప్యాక్స్ చైర్మన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# గో బ్యాక్ మార్వాడి,గోల్ మాల్ మార్వాడి

- బోడుప్పల్లో మొబైల్ షాప్స్ యూనియన్ల నిరసన
- మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

మేడిపల్లి,ఆగస్టు 22,పద్మక్రాంతి:



బోడుప్పల్ మొబైల్ యూనియన్ అధ్యక్షుడు బి లక్ష్మీకాంత్,ఉపాధ్యక్షుడు పి రవి,ఉప్పల్ మొబైల్ యూనియన్ అధ్యక్షుడు దినేష్,ఉపాధ్యక్షుడు పి రాజేష్ ల ఆధ్వర్యంలో గో బ్యాక్ మార్వాడి గోల్మాల్ మార్వాడి నినాదంతో స్వచ్ఛందంగా మొబైల్ షాపులను మూసివేసి బోడుప్పల్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ మార్వాడీల పెత్తనం,అజమాయిసి రోజు రోజుకు పెరుగుతుందని,వాళ్ళ దుకాణాల్లో బేరాలాడడం ఉండదని, వారు నిర్ణయించిన ధరలకే వస్తువులు కొనాలని, లోకల్ వాళ్ళకి ఉద్యోగాలు ఇవ్వకుండా తమవాళ్ళనే తెచ్చుకుని పెట్టుకుంటున్నారు. వాళ్లకు పెట్టుబడి ఎక్కువ,సూపర్ మార్కెట్లను సైతం తట్టుకుని నిలబడేంత ఫండింగ్ వస్తుంది. దానివల్ల వాళ్ళ తాకిడిని చిన్న దుకాణదారులు తట్టుకోలేకపోతున్నారు,

వీరి దగ్గర జిఎస్టి బిల్లులు ఇవ్వరు,నాణ్యమైన సరుకులు ఇవ్వరు,కంపెనీ రేటు కంటే వీరు తక్కువగా అమ్ముతారు ఎలా అమ్ముతున్నారు? నాణ్యతలో లోపం ఉండడం వల్ల తక్కువ ధరలకు అమ్ముతారు. వాళ్లకు వారే సహాయం చేసుకోవడం తప్ప మన వాళ్లకు సహాయం చేసిన దాఖలాలు లేవు,ఎక్కడ చూసినా జీరో బిల్లులే,దీంతో ప్రభుత్వానికి కూడా మార్వాడి ల వల్ల ఉపయోగం లేదు. హైదరాబాదు నుండి మొదలు మారుమూల గ్రామాల వరకు నేడు మార్వాడీల షాపులు వెల్లాయని,తరతరాలుగా షాపులు వివిధ కుల వృత్తులతో గౌరవప్రదంగా బ్రతికే తెలంగాణ వాసుల వ్యాపార వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయి. మరీ ముఖ్యంగా వాళ్ల దుకాణాల మన నిరుద్యోగులకు ఎలాంటి ఉపయోగం లేదని మండిపడ్డారు. తెలంగాణలోని వ్యాపారులపై ప్రత్యేకంగా,పరోక్షంగా మార్వాడీలు చేస్తున్న దాడిని తీవ్రంగా ఖండిస్తూ,తెలంగాణ వ్యాపారులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని యూనియన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్ రాజ్,కుమార్,చారి,శ్రీధర్,నరేష్, ఉప్పల్ బోడుప్పల్ మొబైల్ షాప్ యూనియన్ సభ్యుల,వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శనివారం , ఆగష్టు 23, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 22,(పద్మక్రాంతి ప్రతినిధి ):



అసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామంలో జరిగిన పనుల జాతర 2025, కార్యక్రమంలో భాగంగా కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే స్థానిక ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత 100 రోజులుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా నిరంతరం పనిచేసిన మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ మరియు ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. వారి నిబద్ధత , కృషికి ఇది ఒక గొప్ప గుర్తింపు అని అన్నారు. అనంతరం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి గుర్తుగా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే బయట ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం కేవలం భవన ప్రారంభోత్సవమే కాకుండా పచ్చదనం, పరిశుభ్రత పై ఉన్న నిబంధన చాటి చెప్పే కార్యక్రమం అని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్సకోలు సరస్వతి,సింగిల్విండో చైర్మన్ అల్బిన్ అహ్మద్,వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...



పాపన్నపేట. అగస్ట్. 22 (పద్మక్రాంతి)

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.ఏఎస్సై దేవీదాస్, కానిస్టేబుళ్లు శివకుమార్, వసంత్, నానుసింగ్, నర్సింలు, నాగలక్ష్మి, తదితరులున్నారు.

## స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న మిడ్జిల్ వ్యాపారస్తులు.




పద్మక్రాంతి, ఆగస్టు 22, మిడ్జిల్:

మార్వాడీ వ్యాపారాస్థులకు వ్యతిరేకంగా ఓయూ జేఏసి పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ కు మద్దతుగా మిడ్జిల్ వ్యాపారస్తులు బంద్ లో పాల్గొని జయప్రదం చేశారు. ఈబంద్ లో కిరాణా,వర్తక,స్వర్ణకార,విశ్వబ్రాహ్మణ ఇతర వ్యాపార సంఘాలు స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు బంద్ చేసి సంఘీభావం తెలిపారు. అనంతరం మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు.

## వ్యభిచారం నడుపుతున్న ముఠా గుట్ట రట్టు చేసిన పోలీసులు

■ నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

పద్మక్రాంతి, ఆగస్టు 22 (చేవేళ్ల ప్రతినిధి):

ఓ ఫామ్ హౌస్ లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు ఫామ్ హౌస్ పై దాడి చేసి గుట్టును రట్టు చేశారు. ఈసంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కనకమామిడి గ్రామం కృష్ణారెడ్డి ఫామ్ హౌస్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఈనెల 22వ తేదీన విశ్వాసనీయ సమాచారం మేరకు మొయినాబాద్ పోలీసులు ఎస్వోటీ పోలీసులు కృష్ణారెడ్డి ఫామ్ హౌస్ పై దాడి చేసి అక్కడ ఉన్న నలుగురు మగ వ్యక్తులు, ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఓ వ్యక్తిని విచారించగా కనకమామిడి గ్రామానికి చెందిన వృత్తిరీత్యా టిఫిన్ సెంటర్ ఆర్గనైజర్ గా పనిచేసే అతని పేరు ఎల్లా శ్రీనివాస్ అలియాస్ బొందల శ్రీను (48)గా పోలీసులు గుర్తించారు. అతను సులభంగా డబ్బులు సంపాదించాలని పేద అమ్మాయిలకు డబ్బులు ఆశ చూపించి వేరే వ్యక్తులను పిలిపించుకొని వ్యభిచారం వృత్తి చేయిస్తుంటాడని అంగీకరించాడు. అతను ఇంతకు ముందు ఇలాగే చేసి జైలుకు వెళ్లి వచ్చాడు. పోలీసులు ఆవ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# సైలెన్సర్లు మార్పిడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు.

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్ పి చిత్రంజన్.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 22,(పద్మాక్రాంతి ప్రతినిధి ):



అధిక శబ్దం కలిగించే 55 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం చేసిన జిల్లా ఏఎస్ పి. శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా అధిక శబ్దం కలిగించే మోడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాలపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులు అధిక శబ్దం కలిగించే,సైలెన్సర్ మాడిఫై చేసి, అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ చేస్తూ సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్న 50 వాహనాల సైలెన్సర్లను వాంకిడి టోల్ ప్లాజా వద్ద, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు,ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో రోడ్ రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఎస్.పి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆసిఫాబాద్ డివిజన్ వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందని అన్నారు. సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసామని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లను కూడా రద్దు చేయచ్చని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలి శాఖ స్పెషల్ డ్రైవ్స్ ను కొనసాగిస్తూనే ఉంటుందని తెలిపారు. ఇలాంటి చర్యల వలన శబ్ద కాలుష్యం తో పాటు రోడ్డు ప్రమాదం కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని,అధిక శబ్దాలు గల డీజే లకు అనుమతి లేదని, రాత్రి పది గంటల తర్వాత ధ్వని కాలుష్యం ఏర్పరిచే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, జైనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్,రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్, కెరమరి ఎస్సై మధుకర్, రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్,ఆసిఫాబాద్ ఎస్సై ఉదయ్ కిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# షి టీం భద్రతపై మరింత దృష్టి సారించాలి.






■ మహబూబ్ నగర్ ఎస్పీ ఐపీఎస్ జానకి.

పద్మక్రాంతి, ఆగస్టు 22, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

మహిళలు,బాలికలు,విద్యార్థుల్లో భద్రతా అవగాహన పెంపొందించేందుకు భరోసా,షి టీమ్, ఏహెచ్.టియు కళాబృందం సమన్వయంగా పని చేయాలని మహబూబ్ నగర్ ఎస్పీ ఐపీఎస్ జానకి తెలిపారు. భరోసా,షి టీమ్, టిహెచ్. టియు (ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), కళాబృందం సభ్యులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా సిఐడి ఎస్పి. అన్యోన్య హాజరై మాట్లాడారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాలు, గ్రామీణ ప్రాంతాలు సున్నితమైన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. మైనర్ డ్రైవింగ్ సమస్యలను అరికట్టడానికి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు,మానవ అక్రమ రవాణా, గృహహింస,మహిళలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి టీమ్ సభ్యులు సమన్వయం, సమయపాలన, పారదర్శకతతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సిఐడి ఎస్పి. అన్యోన్య. అదనపు ఎస్పీ నబి రత్నం, డీసీర్బ్ డీస్పీ రమణా రెడ్డి, సిఐడి ఇన్స్పెక్టర్ లక్ష్మన్, వుమెన్ పీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, భరోసా ఇంచార్జ్ వుమెన్ ఎస్సై సుజాత, భరోసా, షిటీమ్, టిహెచ్ టీయూ సిబ్బంది పాల్గొన్నారు.

# బురాన్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా.

■ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, ఆగస్టు 22 (పద్మక్రాంతి ప్రతినిధి):



బురాన్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లిలో పల్లెల్లో పనుల జాతర భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. 20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన, పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్ పల్లి వరకు 63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు,బురాన్ పల్లి నుండి ధన్నారం వరకు 63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం చేశారు.



ఈసందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలలో మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి 2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వం 6 వేల కోట్ల అప్పు చేసిందని, వీటికి 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు,రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా, పెన్షన్లను అందిస్తుందని చెప్పారు.

గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు.పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తాహసిల్దార్ కు ఆయన సూచించారు.

ఉపాధి హామీ కింద ఉద్యానవన మొక్కలు నాటేందుకు ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ వినయ్ కుమార్, పంచాయత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్టిఎ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి.





■ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 22 (పద్మక్రాంతి ప్రతినిధి):

గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన సమావేశ మందిరంలో గణేష్ చతుర్థిహౌఉత్సవాల ఏర్పాట్ల పైహౌసిపిలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు,గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయనున్నందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని కోరారు. అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తు కల్పించాలని, సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలని, భారీ కేడింగ్, బందోబస్త్, మెడికల్, సానిటేషన్, కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గరహౌపరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ కు సంబంధించి ఫోల్స్ అవసరమున్న చోట ఏర్పాటు చేయాలని, లోహ్యాంగింగ్ వైర్స్ ని సరి చేయాలని అన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రికహౌసమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు, వంగి ఉన్న చెట్లు, తదితరవాటిని తొలిగించాలని తెలిపారు. చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా, నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్,శంషాబాద్ అడిషనల్ డిసిపి. కె. రామ్ కుమార్, మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్, ఆర్డీఓలు అనంత రెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మాయమైన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి

- గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం
- మంచం పట్టిన గ్రామాలు, పట్టణాలు.
- వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.






**వికారాబాద్, ఆగస్టు 22(పద్మక్రాంతి ప్రతినిధి):**

కెసిఆర్ ముందు చూపుతో ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు ఎంతో పరిశు భ్రంగా ఉండేవని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే వె-ంతుకు ఆనంద్ వెల్లడించారు.
ఈచేతగాని కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేయడంతో గడ్డి విపరీతంగా పెరిగి, ఇంటింటా చెత్త సేకరణ లేక ప్రజలు నిత్యం డెంగీ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. మాయమైన పల్లెప్రగతి, పట్టణ ప్రగతి లేక గ్రామాలు,పట్టణాలు మంచం పట్టాయని ఆరోపించారు. కెసిఆర్ పాలనలో వర్షాకాలం రాక ముందే పల్లెప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాలకు మరియు పట్టణాలకు నిధులు విడుదల చేసి, ప్రతి గ్రామంలో నర్సరీల ఏర్పాటు, ట్రాక్టర్లు-ట్రాలీల కొనుగోలు, హరితహారం కింద మొక్కలు నాటడం, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లెపకృతి వనాలు, రైతు వేదికలు,ఇంటింటికీ చెత్త సేకరణ, వీధులు,మురికి కాల్వలను శుభ్రం చేయడం, పాత ఇండ్ల శిథిలాలను, చోట్ల పొదలు,తుప్పలు, మురికి తుమ్మలను తొలగించడం, ఖాళీ ప్రదేశాలు శుభ్రం చేయించారని గుర్తు చేశారు. ఈచేతగాని కాంగ్రెస్ పాలనలో కనీసం చెత్త ట్రాక్టర్లకు డీజిల్ కూడా సమకూర్చలేని దుస్థితి నెలకొందన్నారు.
గ్రామాలలో చెత్తను తొలగించకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి పందులు,కుక్కలకు ఆవాసాలుగా మారిపోయా-యని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం సమస్యను పరిష్కరించాలని, పల్లెలు, పట్టణాలను బాగు చేయాలని లేదంటే అధికారులు గ్రామాల్లో, పట్టణాల్లో తిరిగే పరిస్థితి ఉండదని ఆయన విమర్శించారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన క్రేన్.

- ఓ వ్యక్తి దుర్మరణం.

**పద్మక్రాంతి, ఆగస్టు 22 (చేవేళ్ల ప్రతినిధి):**


మృతుడు వెంకటేష్ చారి (ఫైల్)

అతివేగంతో దూసుకు వచ్చిన క్రేన్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈసంఘటన గురువారం రాత్రి మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వృత్తిరీత్యా కార్పెంటర్ పనులు చేసే కమ్మరి వెంకటేష్ చారి (50) తన భార్య పిల్లలతో నివాసం ఉ ంటున్నాడు. ఈ మధ్యకాలంలో తన తల్లి మరణించినందున ఈనెల 21వ తేదీన దినవారం కార్యక్రమం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులతో పాటు నిద్ర చేయడానికి అని లంగర్ హౌస్ సంఘం ఆలయం వద్ద వెళ్లాలని అనుకున్నారు. అదే రోజు రాత్రి సుమారు పదిన్నర గంటలకు వెంకటేష్ చారి మీకు పూర్తి తన కుమారుడు విశాల్ చారి (23) తో కలిసి ఏపీ 10 ఏపీ 1486 నంబర్ గల ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. వారు మొయినాబాద్ తాజ్ హోటల్ దగ్గరికి రాగానే అదే దిశలో వెళ్తున్న ఓ క్రేన్ వాహనం టీఎస్ 07 ఎఫ్ జెడ్ 1250 డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యం కారణంగా వెనక నుంచి ముందు వెళ్తున్న బైకును ఢీ కొట్టింది. దీంతో వెనక కూర్చున్న వెంకటాచారి కిందపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వాహనం నడుపుతున్న విశాల్ గారికి స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం వెంకటేష్ చారిని స్థానికులు భాస్కర్ హాస్పిటల్ కు తరలించగా మెరుగైన వైద్య చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు 23. 55 గంటల సమయంలో డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే అతడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో మృతుడి తమ్ముడు కమ్మరి శేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఊర్కొండ మండలంలో పనుల జాతర అభివృద్ధి పనులకు శ్రీకారం.

## హాజరైన మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు.

**ఊర్కొండ, ఆగస్టు 22 (పద్మక్రాంతి):**

ఊర్కొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పనుల జాతర భాగంగా గ్రామ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామ-సభలు నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టబోయే పనులను వివరాలు తెలిపారు. ప్రారంభించబోయే పనులకు మార్క్ అవుట్ ఇవ్వడం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఊర్కొండ, ముచ్చర్లపల్లి, రాంరెడ్డిపల్లి, జగబోయినపల్లి, ఊర్కొండ గ్రామాలను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు సందర్శించారు.ముచ్చర్లపల్లిలో కమ్యూనిటీ సోక్ పిట్ కు శంఖు స్థాపన చేశారు. ప్రాథమికోన్నత పాఠశాల భవనం రిపేర్ కు తీసుకోవలసిన చర్యలు గురించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఆగిపోవడం, చేత విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని






ప్రధానోపాధ్యాయురాలు ఎంపీడీఓ దృష్టికి తీసుకొనిరాగా ఇదే గ్రామసభలో గ్రామస్థులతో మాట్లాడి వంటచేసేటందుకు ఏర్పాట్లు చేయించారు. రాంరెడ్డిపల్లిలో కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణానికి భూమిపూజ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. జగబోయినపల్లి గ్రామంలో మేకల షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రైస్ మిల్లు కార్మికునికి డెంగ్యూ పాజిటివ్ వచ్చిందని ఏఎన్ఎం, హెల్త్ సిబ్బంది ఎంపీడీఓ దృష్టికి తీసుకొని రాగానే రైస్ మిల్లు యాజమాన్యం, కూలీలకు పారిశుధ్య నిర్వహణ తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైస్ మిల్లు కార్మికులకు ఇంకెవరికైనా ఇలాంటి కేసులు నమోదు అయితే యాజమాన్యంపై చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. ఊర్కొండ గ్రామంలో క్రొత్త కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఏపిఓ, కుమారి శివలీల, ప్రధానోపాధ్యాయులు, వాసుదేవ్, టి. ఏ. బాలస్వామి, కిరణ్ కుమార్, హరికృష్ణ పంచాయతీ కార్యదర్శులు, మల్లయ్య, శ్రీనివాసులు,ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్స్, హెల్త్ సిబ్బంది బాలాజీసింగ్, రాంచంద్రారెడ్డి, మంజుల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ. కె. నారాయణ రెడ్డికి భారత నౌకాదళం నుంచి ప్రశంసా పత్రం.



**వికారాబాద్, ఆగస్టు 22 (పద్మక్రాంతి):**

జిల్లా ఎస్పీ. కె. నారాయణరెడ్డి చేసిన విశేష సేవలకు భారత నౌకాదళం నుంచి ప్రశంసా పత్రం లభించింది. భారత నౌకాదళ ఉప అధిపతి, వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కె. నారాయణ రెడ్డి విధి నిర్వహణలో చూపించిన అంకితభావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యానికి ఈ ప్రశంస లభించింది. ఈ గౌరవం పొందడం పట్ల కె. నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# ఈ నెల 25 నుంచి ఇంటింటికి జ్వరాల సర్వే చేయాలి.

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 22(పద్మక్రాంతి ప్రతినిధి):**

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడంతోపాటు సోమవారం నుంచి ఇంటింటికి జ్వరాల సర్వేను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఆయన పారిశుద్ధ్యం వనమహోత్సవం, త్రాగునీటి వసతి ఇందిరమ్మ ఇళ్లపై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేపట్టాలని అన్నారు. వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉ ండడానికి చర్యలు చేపట్టాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ నుహాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు. ట్యాంకులలో నిల్వ ఉన్న నీటి మొత్తాన్ని పారవేయాలన్నారు. ఓ.హెచ్.యస్.ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్ తో శుభ్రం చేసి కొత్త నీటిని నింపాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉ ండేందుకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని కోరారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అవ-సరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ, మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య పనులకు చర్యలు



చేపట్టాలని కోరారు. దోమల ద్వారా డెంగ్యూ ,చికెన్ గున్యా, మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పోల్స్ గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. గ్రామాలలో పా-ఠశాలలో,అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉ ంచకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లనుశుభ్రం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మ-రమ్మతులు చేయించాలన్నారు. వన మహోత్సవంపై సమీక్షిస్తూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను ఈ నెల 31వ తేది లోపు ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షిస్తూ గ్రౌండింగ్ చేసి బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చిన ఇండ్లకు పేమెంట్ చేయాలని, త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ డేను విజయవంతం చేయాలి.

- టి.ఎస్. సీపీఎస్ ఈయు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు.

**హైదరాబాద్, ఆగస్టు 22 (పద్మక్రాంతి ప్రతినిధి):**




హైదరాబాద్ జిల్లాలో జరగనున్న బ్లాక్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీ.ఎస్. సీపీఎస్ ఈయు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు, ఉపాధ్యక్షుడు కె. శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ నెల 23న సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు డైరెక్టర్ ట్రెజరీ ఆఫీస్ (భీమ భవన్) బొగ్గులకుంట, అబిడ్స్ లో నిరసనకు హాజరుకావాలని కోరారు. అక్కడికి రానివారు పని చేస్తున్న కార్యాలయాల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించాలని కోరారు. 2014 ఆగస్టు 23న తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.28 ద్వారా రాష్ట్రంలోని సుమారు 2,50,000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం అమలైందని, దీని కారణంగా ఎంతో మంది ఆర్థిక, సామాజిక భద్రతలు కోల్పోయారన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 23న బ్లాక్ డేగా పాటిస్తూ, జీవో నెంబర్ ఏం.ఎస్ 28 ఉత్తర్వుల పత్రాలను ప్రజా సమక్షంలో దహనం చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ ద్యోగులు, ఉపాధ్యాయులు భారీగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# పనుల జాతరలో శంకుస్థాపనలు. ప్రారంభాలు.

- పల్లెల్లో పనుల జాతరలో గ్రామ సభలు.

**మహేశ్వరం, ఆగస్టు 22 (పద్మక్రాంతి ప్రతినిధి):**

పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృధి శాఖ అద్వర్యంలో శుక్రవారం నుంచి పల్లెల్లో పనుల జాతర కార్యక్రమములో భాగంగా తుమ్మలూరు గ్రామపంచాయతిలో గ్రామసభ నిర్వహించారు.





ఇందులో భాగంగా జి.వెంకటమ్మ పౌల్ట్రీ ఫార్మ్ మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి ప్రారంభం చేశారు. మహేశ్వరం గ్రామ పంచాయ-ంతిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో (బాలుర) కమ్యునిటీ సోక్ పీట్ కు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమమ-ంలో ఎంపీఓ ఎన్.రవీందర్ రెడ్డి, ఉపాధి హామి ఈసి ఆదిత్య రాజ్, సిసి. యాదయ్య,తుమ్మలూరు పంచాయతి కార్యదర్శి ఆలివేలు,మహేశ్వరం పంచాయతి కార్యదర్శి సుజాత, ఉపాధి హామి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

- దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు
- బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

**హైదరాబాద్,ఆగస్ట్22(పద్మక్రాంతి):**

నగరాన్ని కలచివేసిన కూకట్పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.